ఆరోగ్యమే మహాభాగ్యము - ఆరోగ్యం కొరకు నడవండి

# వాకర్స్ క్లబ్, తెనాలి

## ఆహ్వానము

ది. 06-05-2015 బుధవారం సాయంత్రం గం. 6-00 లకు తెనాలి, గాంధీనగర్, కవిరాజా పార్కులో గల, వడ్లమూడి గోపాలకృష్ణయ్య స్మారక సీనియర్ సిటిజన్స్ భవనంలో **"మే నెల"** సమావేశము జరుగును.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న

**డా॥ ఎ. గోపాలకృష్ణ గోఖలే గారు,** M.S., M.Ch (CMC, వెల్లూరు) DNB, SMP (IIMC)
ప్రముఖ గుండె శస్త్ర చికిత్స నిపుణులు, యశోద హాస్పటల్, హైదరాబాదు.

**"మన దేశంలో గుండె మార్పిడి శస్త్ర చికిత్స"** గురించి ప్రసంగిస్తారు.

తీవ్రమైన కొరొనరీ గుండె వ్యాధి, కార్డియోమయోపతి వంటి వ్యాధులు ఉన్న వారిలో ఏ మందులు, శస్త్ర చికిత్సలు ఉపయోగపడని అంత్య దశలో వ్యాధి గ్రస్తమైన గుండె స్థానంలో, అప్పడే మృతి చెందిన వ్యక్తి నుంచి ఆరోగ్యంగా ఉన్న గుండెను అమర్చే "గుండె మార్పిడి" శస్త్ర చికిత్సను అనేక దేశాల్లో చెస్తున్నారు.

ప్రపంచంలో ప్రథమంగా ఈ శస్త్ర చికిత్సను 1967లో డా॥ క్రిష్టియన్ బర్నార్డ్ నిర్వహించారు. ఇటీవలి కాలంలో ప్రపంచమంతటా ప్రతి సంవత్సరం 4 వేల మందికి పైగా ఈ శస్త్ర చికిత్స చేస్తున్నారు. గుండె మార్పిడి శస్త్ర చికిత్స మంచి ఫలితాలనిస్తున్నప్పటికి, గుండెను దానం ఇవ్వగల వ్యక్తులు తక్కువగా లభిస్తున్నారు.

మన రాష్ట్రంలో ప్రథమంగా గుండె మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించిన డా॥ గోపాలకృష్ణ గోఖలే, ఎం.బి.బి.యస్. ఎం.యస్. గుంటూరు వైద్య కళాశాలలోను, రాయవెల్లూరు లోని క్రిష్టియన్ వైద్య కళాశాల నుండి ఎం.సి.హెచ్. డిగ్రీలను పొందినారు. ఈ శస్త్ర చికిత్సను గురించి ప్రసంగించి సభికుల సందేహాలను నివృత్తి చేస్తారు.

ది. 6-5-2015 బుధవారం మధ్యాహ్నం గం. 3-30ని.ల నుండి గం. 5-30 ని.ల వరకు వి.జి.కె. స్మారక భవనంలో **"ఉచిత దంత వైద్య పరీక్షలను"** డా॥ డి. రవీంద్రనాథ్ గారు నిర్వహిస్తారు.

**అందరూ ఆహ్వానితులే**

ఇట్లు

| | |
|---|---|
| **డా॥ పాటిబండ్ల దక్షిణామూర్తి**<br>అధ్యక్షులు ☎ 227006 | **కడియాల రవిబాబు**<br>కార్యదర్శి Cell: 94415 04172 |

శ్రీ సురేష్, తెనాలి. 229016